

https://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి వెలుగు

సంచలన తెలుగు దినపత్రిక


రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
బెత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 195 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు మంగళవారం, నవంబరు 17, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



పారిశ్రామిక ప్రగతికి...

ప్రత్యేక పార్కులు..!!

ఏపీలో భారీ కార్యచరణ సిద్ధం..!

పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక పార్కులే కేంద్ర బిందువుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యచరణ సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 25 రంగాలకు సంబంధించి 25 సెక్టోరియల్ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటి ద్వారా రూ.3.87లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 4.47 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే కొన్ని పార్కుల ఏర్పాటుకు చర్యలు ప్రారంభం కాగా, మిగిలిన ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.



'ఈసీ'ని ప్రశ్నించేందుకు

అనుమతించండి..

సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతక విపక్ష నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
దేశవ్యాప్త 'సర్'కు సంబంధించిన నిర్ణయాలను ఈసీ కలసికట్టుగా తీసుకుందా?
ఈ డేటాబేస్‌లు కేంద్రీకృతంగా ఉన్నాయని, పారదర్శకంగా లేవని ఆరోపించారు



ఎన్నో వ్యవస్థలకు రామోజీరావు..

ధైర్యాన్ని ఇచ్చారు

: సీఎం చంద్రబాబు

అక్షరాన్ని అస్త్రంగా మలచిన మహనీయుడు
చివరి శ్వాస వరకు ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేశారు: లోకేశ్

అమరావతి: రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 90వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. తెలుగు పత్రికా రంగానికి కొత్త దిశ చూపి.. టీవీ, సినీ రంగాల్లో చెరగని ముద్రవేసిన పద్మవిభూషణ్ రామోజీరావు సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు అన్నారు. "రాజీ ఎరుగని వ్యక్తిత్వం, క్రమశిక్షణ, పట్టుదల, నిజాయతీలనే ఆయుధాలతో ఎన్నో వ్యవస్థలకు రామోజీరావు ధైర్యాన్ని ఇచ్చారు. మీడియా సంస్థల ద్వారా సమాజంపై అత్యంత ప్రభావం చూపిన దార్శనికుడాయన. అపజయం ఎరుగని తెలుగు ఎ ెలుగుగా నిలిచిన రామోజీరావు సేవలను స్మరించుకుందాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

అక్షరాన్ని అస్త్రంగా మలచిన మహనీయుడు

చివరి శ్వాస వరకు ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేశారు: లోకేశ్

స్వయంకృషితో సామాన్య స్థాయి నుంచి

..2లో..

అక్వాన్ తుపానుపై అధికారులు..

అప్రమత్తంగా ఉండాలి..!!

అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం

- తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- కేంద్ర బృందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలి
- ఈ నెల 19, 20వ తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు
- అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి : అక్వాన్ తుపానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఇవాళ సాయంత్రానికి వాయుగుండంగా ఆ తదుపరి తుపానుగా బలపడే సూచనలు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆజ్ఞాపించారు. ఈ నెల 19, 20వ తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు వెల్లడించారు.



"బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సాయంత్రానికి తుపానుగా బలపడే సూచనలున్నాయని అధికారులు ఆయనకు వివరించారు. ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో వర్ష సూచనలు ఉన్నట్లు తెలిపారు. పరిస్థితిని అంచనా వేస్తూ.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం సిఫారసులను అమలు చేయాలని ఆదేశించారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు ఆయనకు వివరించారు.

రామోజీ చిరునామా తెలుగు ప్రజల...

గుండెల్లో శాశ్వతం..!!


విలువలతో కూడిన వ్యాపారం, సమాజహితమే జర్నలిజం

ఆచరణలో చూపించిన మహామనిషి రామోజీరావు

- రామోజీ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు
- రామోజీరావు పట్టుదల, స్వయం కృషి, క్రమ శిక్షణ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం
- సాధారణ రైతు కుటుంబం నుంచి మొదలైన ఆయన జీవితం..
- రామోజీ ఫిల్మ్‌సిటీ వంటి మహోన్నత వ్యవస్థల నిర్మాణం ద్వారా ప్రపంచస్థాయికి ఎదిగింది
- తెలుగువారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన చిరునామా
- తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుంది : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అమరావతి : విలువలతో కూడిన వ్యాపారం, సమాజహితమే జర్నలిజం అని ఆచరణలో చూపించిన మహామనిషి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. రామోజీరావు పట్టుదల, స్వయం కృషి, క్రమ శిక్షణ, చిత్తశుద్ధి, కార్యదీక్ష భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి మొదలైన ఆయన జీవితం.. ఈనాడు పత్రికతో పాటు, రామోజీ ఫిల్మ్‌సిటీ వంటి మహోన్నత వ్యవస్థల నిర్మాణం ద్వారా ప్రపంచస్థాయికి ఎదిగిందని తెలిపారు. తెలుగువారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన చిరునామా తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుందన్నారు.





అరుణాచలేశ్వరుడి ఆలయంలో..

కార్తీక దీప వేడుకలు ప్రారంభం..

భరణి దీపం, మహా దీపం తేదీలు ఇవే!

తమిళనాడులోని ప్రసిద్ధ తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో తిరుకార్తిగై దీపోత్సవాలు ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో నవంబర్ 24న తెల్లవారుజామున భరణి దీపం, సాయంత్రం 2,668 అడుగుల ఎత్తైన కొండపై మహా దీపం వెలిగించనున్నారు. ఈ ఏడాది ఉత్సవ విశేషాలు తెలుసుకుందాం.

తమిళనాడులోని ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరువణ్ణామలైలో కొలువైన అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో తిరుకార్తిగై దీపోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 2026 నవంబర్ 15న ఆలయంలో సంప్రదాయబద్ధంగా ధ్వజారోహణం నిర్వహించడంతో పది రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. తొలి రోజు వినాయకుడు, చండికేశ్వర స్వామివారు వెండి వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు...

..2వ పేజీలో

అరుణాచలేశ్వరుడి ఆలయంలో...

కార్తీక దీప వేడుకలు ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి) దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్నారు. అగ్ని రూపంలో దర్శనమిచ్చే అరుణాచలేశ్వరుడు హిందూ ధర్మంలో తిరువణ్ణామలై క్షేత్రానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. పంచభూత క్షేత్రాల్లో ఇది అగ్ని లింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ పరమశివుడు అగ్ని స్వరూపంలో కొలువై ఉన్నాడని భక్తుల విశ్వాసం. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే తిరుకార్తిగై దీపోత్సవాన్ని దర్శించుకోవడానికి దేశవిదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఉత్సవాలకు ముందుగా నవంబర్ 12న క్షేత్రపాలకురాలైన దుర్గాదేవి వీధియులా నిర్వహించారు. నవంబర్ 13న పిడారి అమ్మవారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. నవంబర్ 14న సంబంధ వినాయకుడికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుడు వెండి మూషిక వాహనంపై, చండికేశ్వర స్వామి వెండి వృషభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం అందించారు.

నవంబర్ 24న భరణి దీపం.. మహా దీపోత్సవం...

పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో చివరి రోజైన నవంబర్ 24 అత్యంత విశిష్టమైనది. ఆ రోజు తెల్లవారుజామున సుమారు 4 గంటలకు ఆలయ గర్భగుడిలో భరణి దీపాన్ని వెలిగిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు 2,668 అడుగుల ఎత్తైన అరుణాచల కొండపై మహా దీపాన్ని ప్రజ్వలింపజేస్తారు. కొండ శిఖరంపై వెలిగించే ఈ మహా జ్యోతిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారు. ఈ అపురూప ఘట్టాన్ని వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు తిరువణ్ణామలైకి చేరుకుంటారు. మహా దీపం వెలిగిన సమయంలో అరుణాచల హరా.. శివ శివ అంటూ భక్తులు చేసే నామస్మరణతో ఆ క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది.

కొండపైకి భక్తులకు అనుమతి నిరాకరణ... మహా దీపోత్సవం సందర్భంగా అరుణాచల కొండపైకి భక్తులు వెళ్లడంపై ఈ ఏడాది కూడా ఆంక్షలు విధించారు. నవంబర్ 24న దీపం వెలిగించే రోజున భక్తులకు కొండపైకి వెళ్లేందుకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ వందనా గార్గ్ ప్రకటించారు. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మొత్తానికి పది రోజుల పాటు జరిగే తిరుకార్తిగై దీపోత్సవాలతో తిరువణ్ణామలై శివనామస్మరణతో మారుమోగనుంది. అరుణాచలేశ్వరుడి మహా జ్యోతిని దర్శించుకోవాలని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఎదురుచూస్తున్నారు.

ఎన్నో వ్యవస్థలకు రామోజీరావు..

ధైర్యాన్ని ఇచ్చారు

(మొదటిపేజీ తరువాయి) అసాధారణ శిఖరాలకు ఎదిగి.. తెలుగు మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన అక్షరయోధుడు రామోజీరావు అని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. "అసాధారణ పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ రామోజీరావు విజయానికి బలం. చివరి శ్వాస వరకు ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేసిన మహనీయుడాయన. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం" అని లోకేశ్ పేర్కొన్నారు.

"నిష్పక్షపాత జర్నలిజానికి ప్రమాణాలు ఏర్పాటు చేసిన వ్యక్తి రామోజీరావు...

రామోజీ గ్రూప్ సంస్థల ద్వారా సమాజంపై గొప్ప ప్రభావం చూపించారు. వ్యాపారాల్లోనూ ప్రజాహితం, విలువలు, నైతికత పాటించారు. ఆయన చూపిన మార్గాన్ని శాశ్వత స్ఫూర్తిగా మలచుకుందాం. పత్రికా రంగాన్ని సామాజిక బాధ్యతగా భావించి ఆచరించిన ఆదర్శమూర్తి ఆయన. తెలుగు ప్రజల హృదయాల్లో రామోజీరావు స్థానం శాశ్వతం.. ఆయన కీర్తి అజరామరం. ప్రజా చైతన్యానికి మీడియాను బలమైన వేదికగా మలిచిన ఘనత రామోజీరావుదే. అన్నదాత పత్రిక ద్వారా రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు"- మంత్రి అచ్చెన్నాయుడు

"సామాన్యుడు తలచుకుంటే అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయగలడని నిరూపించిన దార్శనికుడు రామోజీరావు. ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నాం. జర్నలిజానికి కొత్త అర్థం చెప్పి, ప్రజా చైతన్యానికి ఊపిరిలూదిన ఆ అక్షర తపస్వి సేవలు చిరస్మరణీయం. తెలుగు జాతి గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ శాశ్వతం."- మంత్రి అనగాని సత్యప్రసాద్

తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు వెనక్కి..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాల లబ్ధిదారులు తనఖా పెట్టిన పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు వెనక్కి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వ సబ్సిడీ, లబ్ధిదారుల వాటా, బ్యాంకు రుణం ద్వారా నిధులు సమకూర్చేవారు. రుణాల కోసం లబ్ధిదారులు ఇళ్ల పట్టాలను తనఖా పెట్టేవారు. రుణ వాయిదాలన్నీ చెల్లించిన తర్వాత పట్టాలు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ కారణాలతో లక్షలాది మంది లబ్ధిదారుల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తహసీల్దారు కార్యాలయాల్లోనే ఉన్నాయి. ఇటీవల 22ఏ వివాదానికి సంబంధించిన సమీక్ష జరిగినప్పుడు.. తహసీల్దారు కార్యాలయాల్లో ఉన్న పట్టాల విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే లబ్ధిదారులకు తిరిగి ఇచ్చేయాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు.



స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు

సంచలన తీర్పు

తమ నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ కావాలనే హక్కు ఎవరికీ లేదు

రిజర్వేషన్ల రొటేషన్ విధానాన్ని పూర్తిగా ఆయా ప్రభుత్వాల విచక్షణాధికారమే..

ముంబై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది

ఢిల్లీ : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.



తమ నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ కావాలనే హక్కు ఎవరికీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. రిజర్వేషన్ల రొటేషన్ విధానాన్ని పూర్తిగా ఆయా ప్రభుత్వాల విచక్షణాధికారమేనని న్యాయస్థానం తేల్చిచెప్పింది. మహారాష్ట్ర జిల్లా పరిషత్, పంచాయత్ సమితి రూల్స్ 2025లోని 'రూల్-12'ను సుప్రీంకోర్టు సమర్థించింది. ముంబై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

అక్వాన్ తుపానుపై.. సీఎం చంద్రబాబు అలర్ట్..

అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి : ఆర్నబ్ తరహాలోనే అక్వాన్ తుపాను ప్రభావం ఉండనున్న నేపథ్యంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కేంద్ర బృందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని వారికి సూచించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంపై ఆయన సమీక్షించారు. ఈ రోజు సాయంత్రానికి వాయుగుండం.. తుపానుగా బలపడే సూచనలు ఉన్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. నవంబర్ 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. కోనసీమ, కాకినాడ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ఈ తుపాను ప్రభావం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉందని సీఎం దృష్టికి వారు తీసుకెళ్లారు. దాంతో సీఎం చంద్రబాబు పైవిధంగా ఆదేశించారు.



'ఈసీ'ని ప్రశ్నించేందుకు అనుమతించండి..

సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతక విపక్ష నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

దేశవ్యాప్త 'సర్'కు సంబంధించిన నిర్ణయాలను ఈసీ కలసికట్టుగా తీసుకుందా?

ఈ డేటాబేస్‌లు కేంద్రీకృతంగా ఉన్నాయని, పారదర్శకంగా లేవని ఆరోపించారు

'సర్' ప్రక్రియకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే విధానంపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు అనుమతించాలని కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతక విపక్ష నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి 48 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని సమర్పించారు. దేశవ్యాప్త 'సర్'కు సంబంధించిన నిర్ణయాలను ఈసీ కలసికట్టుగా తీసుకుందా? లేదా ఇతర ఎన్నికల కమిషనర్ల అంగీకారం లేకుండానే సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈసీ అధికారాలను వినియోగించారా? అని ప్రశ్నించారు. 'సర్' ఆధరైజేషన్, ఓటర్ల తొలగింపు ఆరోపణలు, ఈసీ ఆన్‌లైన్ ఎలక్టోరల్ నమోదు వ్యవస్థల్లో మార్పులకు సంబంధించిన అంశాలపై.. డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నుంచి సమాధానాలను కోరారు. దేశవ్యాప్త సర్ ప్రక్రియకు అధికారం ఇస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయం రికార్డుగా లేకపోవడం, ఆన్‌లైన్ ఫారం-6లో చేసిన



మార్పులు, ఈసీఐనెట్, ఈఆర్‌వోనెట్ ఓటర్ల జాబితా డేటాబేస్‌ల పనితీరుపై కూడా రాహుల్ గాంధీ, ఇతర నేతలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ డేటాబేస్‌లు కేంద్రీకృతంగా ఉన్నాయని, పారదర్శకంగా లేవని ఆరోపించారు. ఈసీ పోర్టల్‌లో చేసిన అప్‌డేట్‌లు, మార్పుల వివరాలను, వాటిని అమలు చేసిన వారి సమాచారాన్ని కోరారు. 'సర్'కు సంబంధించి తమ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవేనని ఈసీ ఇప్పటికే సుప్రీంకోర్టుకు తెలిపింది. దీనిని చట్ట ప్రకారమే అమలు చేశామని పేర్కొంది. అదేవిధంగా ఫారం-6ను తాము సవరించలేదనీ తెలిపింది. ఇదిలా ఉండగా.. 'సర్' విషయంలో సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని.. ఇష్టానుసారం ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ రాహుల్ గాంధీ సహా 12 మంది విపక్ష నేతలు దాఖలు చేసిన పిటిషన్లు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై ఈనెల 17న మరోసారి విచారణ జరపనుంది.

సంపాదకీయం

రజత్ పాటీదార్ విధ్వంసం..

48 బంతుల్లో 13 సిక్సర్లతో రికార్డు సెంచరీ

ఐపీఎల్ రిటెన్షన్‌కు ఒక్కరోజు ముందు రజత్ పాటీదార్ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు.. 48 బంతుల్లో 135 పరుగులు సాధించాడు. వీటిలో 13 సిక్సర్లు ఉన్నాయి. దీంతో మధ్యప్రదేశ్‌కు తొలి SMAT సెంచరీ అందించాడు.

ఐపీఎల్ 2027 రిటెన్షన్ గడువుకు సరిగ్గా ఒక్కరోజు ముందు మధ్యప్రదేశ్ కెప్టెన్ రజత్



పాటీదార్ బ్యాట్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సోమవారం న్యూ చండీగఢ్‌లో అసోంతో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (గ్రూప్) మ్యాచ్‌లో కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 135 పరుగులు చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు.

రికార్డుల మోత.. 41 బంతుల్లోనే శతకం... కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న రజత్ పాటీదార్ , సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చరిత్రలో మధ్యప్రదేశ్ తరఫున శతకం బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 13 సిక్సర్లు, 8 ఫోర్లు బాదిన అతడు, ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన మధ్యప్రదేశ్ బ్యాటర్‌గానూ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 8వ ఓవర్లో 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన పాటీదార్ , ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 48 బంతులు ఎదుర్కొన్న అతడు కేవలం 5 డాట్ బాల్స్ మాత్రమే ఆడటం విశేషం.

శివాంగ్ కుమార్‌తో కలిసి భారీ భాగస్వామ్యం... మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివాంగ్ కుమార్‌తో కలిసి పాటీదార్ కేవలం 62 బంతుల్లోనే 153 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ టోర్నీలో మధ్యప్రదేశ్ తరఫున ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. పాటీదార్ సునామీ ఇన్నింగ్స్‌తో మధ్యప్రదేశ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు సాధించింది.135)

ఆర్‌సీబీకి శుభవార్త, ఫిట్‌నెస్ సవాళ్లు... గాయాల సమస్యల దృష్ట్యా 50 ఓవర్ల క్రికెట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న పాటీదార్ , ఇటీవలే దోహాలో జరిగే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ (ఇండియా-ఎ జట్టు) నుంచి తప్పుకున్నాడు. అయితే, టీ20 ఫార్మాట్‌లో అద్భుత ఫామ్‌ను కనబరుస్తుండటం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) యాజమాన్యానికి పెద్ద ఊరటనిస్తోంది. మంగళవారం (నవంబర్ 17) ఐపీఎల్ 2027 రిటెన్షన్ గడువు ముగియనున్న నేపథ్యంలో పాటీదార్ ఈ తరహా ఇన్నింగ్స్ ఆడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు నవంబర్ 14న కేరళపై జరిగిన మ్యాచ్‌లోనూ అతడు 36 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. రంజీ ట్రోఫీ ఆరంభ దశలోనూ పుదుచ్చేరి, బిహార్ జట్లపై వరుస సెంచరీలు సాధించి జోరు మీదున్నాడు.

ఎన్నికల సంఘానికి 48 ప్రశ్నలు..

సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ

ఓటర్ల జాబితా సవరణ వివాదం మరో దశకు చేరుకుంది. ఎన్నికల సంఘంపై 48 ప్రశ్న లు సంధించేందుకు అనుమతి కోరుతూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఎన్నికల సంఘానికి 48 ప్రశ్నలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ, నవంబర్ 16: దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలు జరిగాయని, భారీ ఎత్తున ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘానికి 48 రాతపూర్వక ప్రశ్నలు సంధించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వారు అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.



ఉద్యోగం కోసం మలేసియా వెళ్లి జైలుపాలైన కామారెడ్డి యువకుడు...

పిటిషనర్ల ఆరోపణ: ప్రధాన ఎన్నికల కమిషనర్, మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషిల ప్రమేయం లేకుండానే కమిషన్‌కు ఉన్న ఉమ్మడి అధికారాలను ఏకపక్షంగా వినియోగించారా అన్నదే ఈ వివాదంలో కీలకమని రాహుల్ గాంధీ తదితరులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ముగ్గురు కమిషనర్లు స్వయంగా ప్రమాణపత్రాలు దాఖలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈసీఐ వాదన: అక్టోబర్ 26న, తిరిగి నవంబర్ 14న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధాను ప్రకాశ్ ఏటూరు ద్వారా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్లలో.. ముగ్గురు సభ్యుల కమిషన్ ఏకగ్రీవ నిర్ణయం మేరకే SIR ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

విపక్షాల కౌంటర్: ఈసీఐ కేవలం మాటల ద్వారానే వాదిస్తోందని, తమ వాదనకు మద్దతుగా కనీసం ఫైల్ నంబర్లు, తేదీలు, సమావేశపు మినిట్స్ వంటి అధికారిక రికార్డుల ను బయటపెట్టడం లేదని పిటిషనర్లు విమర్శించారు. పైగా, దేశవ్యాప్త SIR నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆగస్టు 2025లో ఈసీఐ అధికారులే స్వయంగా ఒక సమాచార హక్కు దరఖాస్తుకు బదులిచ్చిన విషయాన్ని వారు కోర్టు దృష్టికి తెచ్చారు.

సుప్రీంకోర్టు ముందుంచిన 48 ప్రశ్నల్లోని కీలక అంశాలు... సుప్రీంకోర్టు నిబంధనలు-2013 ప్రకారం పది విభాగాల్లో మొత్తం 48 ప్రశ్నలను ఈసీఐకి సంధించేందుకు పిటిషనర్లు అనుమతి కోరారు. అందులో ప్రధానమైనవి..

కమిషనర్ల అభ్యంతరాలు: ఫిబ్రవరి 2025 నుంచి అక్టోబర్ 2026 మధ్య కాలంలో SIR, ECINET, ఫారం-6, లేదా కోర్టు అప్పీళ్ల విషయంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఏవైనా రాతపూర్వక అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలు నమోదు చేశారా? అన్న వివరాలను వెల్లడించాలని కోరారు.

డేటాబేస్ యాక్సెస్, తొలగింపులు: ఓటర్ల జాబితా డేటాబేస్‌లో మార్పులు చేసే అవకాశం ప్రైవేట్ కాంట్రాక్టర్లు లేదా వెండర్లకు ఉందా? ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల ఉత్తర్వులు లేకుండానే సామూహికంగా ఓట్ల తొలగింపు జరిగిందా? యాక్సెస్ ఆడిట్ నిర్వహించాలన్న డాక్టర్ వివేక్ జోషి ప్రతిపాదనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న విషయాలపై ఈసీఐ డైరెక్టర్ జనరల్ (ఐటీ) స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వాట్సాప్ ఆమోదాలు.. రాష్ట్రాల వారీ డేటా: ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త దిక్లరేషన్ చేర్చడానికి ఎవరు అనుమతించారు? ముసాయిదా, తుది జాబితాల నుంచి తొలగించిన ఓటర్ల రాష్ట్రాల వారీ డేటా ఏమిటి? అత్యవసర ఆమోదాలను వాట్సాప్ లేదా వ్యక్తిగత ఇమెయిళ్ల ద్వారా పొందారా? అన్న వివరాలను అడిగారు.

పుట్టస్వామి తీర్పు ప్రస్తావన... ఒక సాంకేతిక వ్యవస్థను నిర్వహిస్తున్న సంస్థ వద్ద మాత్రమే ఉండే కీలక వాస్తవాలు రాజ్యాంగపరమైన సవాలుకు కేంద్రబిందువుగా మారినప్పుడు, ఆ అధికారులను నిర్దిష్ట ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కోర్టు ఆదేశించవచ్చంటూ గతంలో జస్టిస్ కె.ఎస్. పుట్టస్వామి కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పిటిషనర్లు ఉదహరించారు. ఒకవేళ ఏదైనా అధికారిక రికార్డుపై ఈసీఐ గోప్యత కోరితే, ప్రతి రికార్డుకు సంబంధించి నిర్దిష్ట కారణాలను కోర్టుకు వివరించేలా ఆదేశించాలని పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు.

కార్తీక సోమవారంతో శివాలయానికి...
పోటెత్తిన భక్తులు

కదిరి, నవంబరు 16, అమరావతి వెలుగు : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న



శివాలయంలో సోమవారం (నవంబరు 16) భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి కార్తీక దామోదరునికి భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. కార్తీక మాసంలో సోమవారానికి విశేష ప్రాధాన్యం ఉండటంతో భక్తులు ఉపవాసాలు, పూజలు, దీపారాధనలు నిర్వహించారు. దీపాలు వెలిగించి కుటుంబసభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా...
ఏర్పాట్ల పరిశీలన

ధర్మవరం, నవంబరు 16, అమరావతి వెలుగు : గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ రెండో రోజు కొనసాగుతున్న నేపథ్యంలో



ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల్లోని నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ అంకిత సురానా సోమవారం పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలను డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ధర్మవరం డీఎస్పీ రవిబాబు, సీఐలు ప్రభాకర్, రామసుబ్బయ్య, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు నామినేషన్ కేంద్రాల భద్రతను
పరిశీలించిన డీఎస్పీ మాణిక్యరావు

ధర్మవరం, నవంబరు 16, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం పట్టణంలోని







మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు భద్రతా ఏర్పాట్లను పుట్టపర్తి డీఎస్పీ సి.మాణిక్యరావు సోమవారం పరిశీలించారు. కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు కొనసాగించాలని, అభ్య ర్థులు, వారి అనుచరుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

అగ్రిస్టాక్ సమాచారాన్ని రైతులకు ఉపయోగపడేలా
వినియోగించాలి.. కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, నవంబరు 16, అమరావతి వెలుగు : అగ్రిస్టాక్ వేదిక ద్వారా సేకరించిన సమాచారాన్ని వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రైతులకు ప్రయోజనం కలిగించేలా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అగ్రిస్టాక్ వినియోగంపై నిర్వహించిన జూమ్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.సాలు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రిస్టాక్ ద్వారా ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా, నష్టపరిహారం, వ్యవసాయ సలహాలు, మద్దతు ధర కొనుగోళ్లలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తమ శాఖల పథకాల్లో ఈ వేదికను ఏ విధంగా వినియోగించవచ్చో వివరాలతో నివేదికలు రూపొందించి ఐదు రోజుల్లో సమర్పించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయంతోపాటు ఉద్యాన, పట్టు పరిశ్రమ, రెవెన్యూ, నీటిపారుదల, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్, మార్కెటింగ్, ప్రణాళిక, బ్యాంకింగ్, గిరిజన సంక్షేమ తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నారాయణ సేవే నారాయణుడికి సేవ..

భక్తులకు అన్నప్రసాదం, వైద్య సేవలు ప్రారంభించిన ఆర్జే రత్నాకర్

పుట్టపర్తి, నవంబరు16, అమరావతి వెలుగు :







ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం సాక్షాత్తు భగవంతుడికి సేవ చేయడమేనని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చాటిచెప్పిన నారాయణ సేవ స్ఫూర్తితో పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భక్తులకు ఉచిత అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రశాంతి నిలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కౌంటర్లను శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా ప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రశాంతి నిలయంలోని నార్త్ బిల్డింగ్ వెనుకవైపు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా ఈ నెల 25వ తేదీ వరకు సుమారు తొమ్మిది రోజులపాటు భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. జయంతి వేడుకలకు దేశవిదేశాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. అన్నదానం అనేది కేవలం ఆకలి తీర్చే కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి జీవిలో భగవంతుడిని దర్శించి నిస్వార్థంగా సేవ చేయాలన్న సత్యసాయి బాబా బోధనకు ప్రతిరూపమని భక్తులు పేర్కొంటున్నారు. 'మానవసేవే మాధవసేవ' అనే సందేశంతో బాబా ప్రవచించిన నారాయణ సేవ ద్వారా కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందించడం సత్యసాయి సేవా తత్వంలోని విశిష్టతను చాటుతోంది. అదేవిధంగా జయంతి వేడుకలకు హాజరయ్యే భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూడా ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలు, సేవాభావాన్ని పెంపొందించేలా సత్యసాయి బాబా ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తున్నట్లు ఈ కార్యక్రమాలు చాటిచెబుతున్నాయి.

చిత్రగుప్త యాప్‌తో...
నగర సమస్యల గుర్తింపు..

వారంలోగా పరిశీలన పూర్తి చేయాలి

అనంతపురం, అమరావతి వెలుగు విలేకరి : నగరంలో పన్నుల పరిధిలోకి రాని నిర్మాణాలు, వీధి దీపాలు, రహదారుల మరమ్మతుల సమస్యలను గుర్తించేందుకు రూపొందించిన చిత్రగుప్త యాప్‌పై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. పైలట్ ప్రాజెక్టుగా ఆదిమూర్తి నగర్, కమలా నగర్, రామచంద్ర నగర్, సాయి నగర్, జీరో క్రాస్, టవర్ క్లాక్, ఉమా నగర్ ప్రాంతాలను ఎంపిక చేశారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను సంబంధిత రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య శాఖల అధికారుల ఖాతాలకు అనుసంధానించారు. అధికారులు వారం రోజుల్లోగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, నవంబరు 22లోపు యాప్‌లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కృత్రిమ మేధ సాంకేతికతతో పనిచేసే ఈ యాప్ ద్వారా పన్నుల పరిధిలోకి రాని నిర్మాణాలను గుర్తించడంతో పాటు వీధి దీపాలు, రహదారుల మరమ్మతుల అవసరాలను తెలుసుకోవచ్చని సంస్థ ప్రతినిధులు వివరించారు. తద్వారా నగరపాలక సంస్థ ఆదాయం పెంపునకు కూడా దోహదపడుతుందన్నారు. నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి వివరాలు నమోదు చేయాలని కమిషనర్ జస్వంతరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సుయష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీరు, ఎస్ఈ (ఎఫ్ఏసీ) షాకీర్ హుస్సేన్, పట్టణ ప్రణాళిక అధికారి ఓంకార్, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీర్లు సత్యనారాయణ, దాక్షాయణి, రెవెన్యూ అధికారులు లక్ష్మీదేవి, సుజాత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసేవరకు పీజీఆర్ఎస్ రద్దు..

ఫిర్యాదులకు 1100ను వినియోగించుకోండి

అనంతపురం, అమరావతి వెలుగు విలేకరి : స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దు చేసిన నేపథ్యంలో ప్రజలు ఆన్‌లైన్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. ఇందుకోసం 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పరిష్కారం కాని పాత అర్జీల స్థితిగతులు తెలుసుకోవడంతోపాటు కొత్త ఫిర్యాదులను నమోదు చేసేందుకు వీవవనిశీయఎ.ఘజూ.స్ర్తశీజ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు. 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్ సేవలు పొందిన అనంతరం ప్రజలు తమ అభిప్రాయాలను క్యూ.ఆర్ కోడ్ స్కాన్ చేసి తెలియజేయవచ్చన్నారు. ఈ స్పందనలు అధికారిక పీజీఆర్ఎస్ పోర్టల్‌కు చేరుతాయని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయాలు తెలియజేయడం స్వచ్ఛందమని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

కదిరిని పర్యాటక కేంద్రంగా...
తీర్చిదిద్దడమే లక్ష్యం..

నిబంధనల ప్రకారమే రహదారి విస్తరణ

కదిరి, నవంబరు 16, అమరావతి వెలుగు : పట్టణ అభివృద్ధితోపాటు నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానించి కదిరిని పర్యాటక వలయ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. కదిరి మున్సిపల్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తిరుమాడవీధులు, జీవిమాను సర్కిల్, ఇక్బాల్ రోడ్డు విస్తరణ, కదిరి కొండ గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులు, పర్యాటకులకు సౌకర్యాల





కల్పనపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. రోడ్ల విస్తరణ పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేపడతామని, చట్టవిరుద్ధమైన ఆక్రమణలను చట్టప్రకారం తొలగిస్తామని చెప్పారు. అదే సమయంలో అర్హులైన వారికి న్యాయబద్ధంగా పరిహారం అందించి, స్థానికులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో సంప్రదింపులు జరిపి, వారి సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంతోపాటు నియోజకవర్గంలోని పర్యాటక ప్రాధాన్య ప్రాంతాలను అనుసంధానించి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు విస్తరణ పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ జాతీయ రహదారుల విభాగం ఎస్ఈ సంజీవ్ నాయుడు, మున్సిపల్ అధికారులు,టీడీపీనాయకుడు మొగల్ ఫారూఖ్, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కుంటిమద్ది, రామగిరి నామినేషన్ కేంద్రాలను...
తనిఖీ చేసిన జేసీ మౌర్య భరద్వాజ్







రామగిరి, నవంబరు 16, అమరావతి వెలుగు విలేకరి : గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రామగిరి మండలంలోని కుంటిమద్ది, రామగిరి నామినేషన్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలు, నామినేషన్ పత్రాల స్వీకరణ కౌంటర్లు, అభ్యర్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, సమర్పించే పత్రాలు, అఫిడవిట్లు, ఇతర ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డీపీఓ వెంకటరత్నం, తహసీల్దార్, ఎంపీడీఓ, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అనుభవం.. ఆదరణ.. కలుపుగోలుతనం..

నాగమణి, భాస్కర్‌ల మధ్య ఆసక్తికర పోటీ





కొత్తచెరువు, అమరావతి వెలుగు విలేకరి : కొత్తచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలో వడ్డే నాగమణి, బోయ డిపో భాస్కర్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ఇద్దరికీ భిన్నమైన రాజకీయ, సామాజిక నేపథ్యాలు ఉండటంతో గ్రామంలో ఎన్నికలపై చర్చ జోరందు కుంది. పార్టీ గుర్తులు లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, గత అనుభవం, ప్రజలతో ఉన్న సంబంధాలే కీలకంగా మారనున్నాయి. వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న వడ్డే నాగమణి గతంలో 2011--2016 మధ్య కొత్తచెరువు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. ఆమె భర్త వడ్డే నారాయణ వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎంపీపీగా పనిచేసిన అనుభవం, వడ్డెర సామాజికవర్గంలో ఉన్న ఆదరణతో పాటు ఇతర సామాజికవర్గాలతో ఉన్న సత్సంబంధాలు ఆమెకు అనుకూల అంశాలుగా చర్చకు వస్తున్నాయి. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయగల అనుభవం తనకు కలిసివ స్తుందని ఆమె మద్ద తుదారులు భావిస్తు న్నారు. మరోవైపు తెలు గుదేశం పార్టీ సానుభూతి పరుడిగా ఉన్న బోయ డిపో భాస్కర్ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిగా స్థానికంగా గుర్తింపు పొందారు. వివిధ సామాజికవర్గాల ప్రజలతో ఉన్న పరిచయాలు, సత్సంబంధాలు ఆయనకు అనుకూల అంశాలుగా నిలుస్తున్నాయి. వ్యక్తిగత వ్యవహారశైలి, అందరితో కలిసిమెలిసి ఉండే తత్వం ఓటర్ల ఆదరణ పొందుతాయని ఆయన మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు అభ్యర్థులకు భిన్నమైన రాజకీయ నేపథ్యాలు, వ్యక్తిగత బలాలు ఉండటంతో ఎన్నికలపై గ్రామంలో ఆసక్తి నెలకొంది. అయితే సర్పంచ్ ఎన్నిక పార్టీ గుర్తులతో కాకుండా జరిగే నేపథ్యంలో అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజలతో అనుబంధం, గ్రామాభివృద్ధిపై వారి ఆలోచనలే ఓటర్ల నిర్ణయంలో ప్రధాన పాత్ర పోషించనున్నాయి. చివరకు కొత్తచెరువు ప్రజలు ఎవరికి సర్పంచ్ పీఠాన్ని అప్పగిస్తారో వేచి చూడాలి.

కార్మికుల హక్కుల సాధనకు డిసెంబరు 1 నుంచి

ఢిల్లీలో మహా ముట్టడి

పుట్టపర్తి, నవంబరు 16, అమరావతి వెలుగు : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం డిసెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు ఢిల్లీలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఏనుములపల్లి మస్టర్ పాయింట్ వద్ద ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయడంతో పాటు కార్మికులందరికీ ఉపాధి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబరు 1 నుంచి ఢిల్లీలో నిర్వహించే మహా ముట్టడిలో కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, వెంకటేష్, సోడా వెంకటేష్, ముత్యాలు, లక్ష్మయ్య, అనిత, సరోజ, లక్ష్మి, శివప్రసాద్, రాము, గంగాధరి, నరసింహ, వేమాద్రి, కదిరప్ప, చిన్నమారెప్ప, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు నిరంతర..

చర్యలు చేపట్టాలి



పుట్టపర్తి, నవంబరు 16, అమరావతి వెలుగు : జిల్లాలో తాగు, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా భూగర్భ జలమట్టాలను పెంచడమే లక్ష్యంగా నీటిపారుదల శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ నిరంతర ప్రక్రియగా జల సంరక్షణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశిం చారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని పనులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనుల ప్రణాళికను రెండు రోజుల్లో పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ అనుమతులతో సహా 48 గంటల్లో పనులకు ఆమోదం పొందాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, కాలువలకు అవసరమైన మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు వృథా కాకుండా ప్రతి నీటి బొట్టును చెరువులు, కుంటల్లోకి మళ్లించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు విరివిగా పనులు కల్పిస్తూ జలధార--జలహారతి 2.0 కార్యక్రమంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలన్నారు. పూడికతీత, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సమీక్షలో పాల్గొన్న ప్రతి అధికారినీ నీటి సరఫరా బాధ్యత కలిగిన అధికారిగా కలెక్టర్ అభివర్ణించారు. జిల్లాలో ఎక్కడా తాగునీరు, సాగునీటి కొరత రాకుండా చూడాలని, నీటి అవసరాలను ముందుగానే గుర్తించి భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజినీరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్లు, సహాయ ప్రాజెక్టు అధికారులు, సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమవుతున్న మీడియా..

అసలు పాత్ర కోల్పోతోంది

మంగళగిరి, నవంబరు 16, అమరావతి వెలుగు : ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా తన అసలు పాత్రను కోల్పోతూ ప్రకటనలకే పరిమితమవుతోందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం



విభాగాధిపతి డాక్టర్ కె. జ్యోతిర్మయి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సోమవారం మంగళగిరి ప్రెస్‌క్లబ్, రాజారత్నం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం--జర్నలిస్టులు (జర్నలిస్టుల హ్యాండ్‌బుక్) మూడో భాగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతిర్మయి మాట్లాడు తూ మీడియా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. విశిష్ట అతిథి, విశ్రాంత భారతీయ సమాచార సేవాధికారి డాక్టర్ జి.కె. రావు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పాలకుల బాధ్యతలను ప్రశ్నించడం పత్రికల ప్రధాన కర్తవ్యమన్నారు. వేగం కంటే నిజానికి, సంచలనం కంటే వాస్తవానికి ప్రాధాన్యం ఇవ్వాలని, తప్పుడు వార్తలు, రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లకు తలొగ్గకుండా జర్నలిస్టులు వృత్తి విలువలను కాపాడాలని సూచించారు. తెలుగు జర్నలిజం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మంగళగిరి ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సీనియర్ న్యూస్ ఎడిటర్ కొలికపూడి రూఫస్, జర్నలిస్ట్ శిరందాసు నాగార్జున, నన్నపనేని నాగేశ్వరరావు, ఈపూరి అనూరాధ, గోలి మాధవరావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జర్నలిజం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు సర్పంచ్ అభ్యర్థిగా..

వడ్డే నాగమణి



కొత్తచెరువు, నవంబరు 16, అమరావతి వెలుగు : వైఎస్సార్‌సీపీ తరఫున కొత్తచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వడ్డే నాగమణిని పార్టీ అధికారికంగా ప్రకటించింది. గ్రామానికి చెందిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వడ్డే నారాయణ సతీమణి అయిన నాగమణికి రాజకీయ అనుభవం ఉండటంతో పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. ఆమె గతంలో 2011--2016 మధ్య కొత్తచెరువు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. కుటుంబ రాజకీయ నేపథ్యం, స్థానికంగా ఉన్న ప్రజాబలం, అన్ని సామాజికవర్గాలతో ఉన్న సంబంధాలను పరిగణనలోకి తీసుకుని పుట్టపర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వడ్డెర సామాజికవర్గంతో పాటు ఇతర వర్గాల్లోనూ ఆ కుటుంబానికి ఉన్న ఆదరణ, కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని అవకాశం కల్పించినట్లు పేర్కొన్నాయి. గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం పంచాయతీ అభివృద్ధికి దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. మేజర్ పంచాయతీ పరిధిలో మౌలిక వసతుల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ఆమె నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై పోటీలు..

జిల్లా స్థాయికి 10 మంది ఎంపిక

కదిరి, నవంబరు16, అమరావతి వెలుగు : ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం కదిరిలో నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. కళావతి పోటీలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పోటీలు ముగిసిన అనంతరం వివిధ విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి కదిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు కోరారు.



బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గంలోనే సత్యసాయి సంస్థల ప్రస్థానం..

సమాజహితమే లక్ష్యం : ఆర్జే రత్నాకర్

పుట్టపర్తి , నవంబరు 16, అమరావతి వెలుగు : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రపంచానికి చాటిచెప్పిన ప్రేమ, శాంతి, సేవ, ఆధ్యాత్మికత విలువలే సత్యసాయి సంస్థలకు మార్గదర్శకమని, ఆయన ప్రారంభించిన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ దేశవిదేశాలకు విస్తరిస్తున్నామని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తెలిపారు. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు' అనే భగవాన్ సందేశాన్ని ఆచరణలో పెడుతూ సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించడమే సంస్థల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రశాంతి నిలయంలో ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకు ఆరు రోజులపాటు నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. బాబా జీవించి ఉన్న సమయంలో ఏ విధంగా భక్తి, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక శోభతో జయంతి వేడుకలు నిర్వహించేవారో అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు





ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 18న సత్యసాయి రథోత్సవంతో వేడుకలు ప్రారంభమవుతాయని, 19న ప్రముఖ సినీనటి రష్మిక మందన్న మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. 20, 21 తేదీల్లో దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 20 వేల మంది సేవాదళ్ సభ్యులతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. 22న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై సత్యసాయి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. 23న హిల్ వ్యూ స్టేడియంలో భగవాన్ 101వ జయంతి వేడుకలను దేశవిదేశీ భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి తరలిరానున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టమన్నారు. భక్తుల కోసం విడిది కేంద్రాలు, వైద్య శిబిరాలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నారాయణ సేవలో భాగంగా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భగవాన్ సత్యసాయి బాబా నెలకొల్పిన విద్యా, వైద్య, ఆధ్యాత్మిక, సామాజిక సేవా వ్యవస్థలు నేటికీ అదే అంకితభావంతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ సత్యసాయి సంస్థలు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నాయని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో విద్య, వైద్య సదుపాయాల కల్పనకు సెంట్రల్ ట్రస్ట్ సహకారం అందిస్తోందన్నారు. ప్రేమను పంచడం, నిస్వార్థంగా సేవ చేయడం, ప్రతి మనిషిలో దైవత్వాన్ని దర్శించడం అనే బాబా ఆధ్యాత్మిక సందేశం ప్రపంచ మానవాళికి శాంతి, ఐక్యతకు మార్గమని రత్నాకర్ పేర్కొన్నారు. సేవ అనేది కేవలం సహాయం చేయడం మాత్రమే కాదని, ఎదుటివారిలో భగవంతుడిని దర్శిస్తూ ఆత్మీయతతో సేవ చేయడమే నిజమైన మానవసేవ అని వివరించారు. భగవాన్ చూపిన ఆధ్యాత్మిక మార్గంలో సమాజ శ్రేయస్సు కోసం సత్యసాయి సంస్థలు నిరంతరం కృషి చేస్తాయని ఆయన స్పష్టం చేశారు.

రీసర్వే పెండింగ్ సమస్యలను

త్వరితగతిన పరిష్కరించాలి

అనంతపురం, నవంబరు 16, అమరావతి వెలుగు : భూముల పునఃసర్వేకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించి రీసర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా భూ రికార్డుల్లోని లోపాలు, పరిష్కరించాల్సిన పెండింగ్ అంశాలపై అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూ రికార్డుల్లో కచ్చితత్వాన్ని నిర్ధారిస్తూ, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ సుయష్ కుమార్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వే ఏడీ, ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576